**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.26-11-2021.**

## <u>భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిజ్ఞ</u>

ది.26.11.1949వ తేదీన మన భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులు రూపొందించిన రాజ్యాంగమును శాసనంగా ఆమోదించిన సందర్భంగా ది.26.11.2021వ తేదీన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ సిబ్బంది, అధికారులు మరియు సి.పి.ఓ. సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించినారు.

ఈ సందర్భంగా భారతదేశ ప్రజలమగు మేము, భారతదేశమును సార్వభౌమ్య, సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా మరియు అందలి పౌరులెల్లరకు. సామాజిక, ఆర్థిక, రాజకీయ – న్యాయమును, భావము, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనా – స్వేచ్ఛను, అంతస్తులోను, అవకాశములలోను – సమానత్వమును మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాత్త్యైక్యత మరియు అఖండతను చేకూర్చు సౌభ్రాతృత్వమును, పెంపొందించుటకు, సత్యనిష్టా పూర్వకముగా తీర్మానించుకొని. 1949వ సంవత్సరము నవంబరు 26వ తేదీన మా రాజ్యాంగ సభయందు ఇందుమూలముగా, ఈ రాజ్యంగమును అంగీకరించి, అధిశాసనము చేసి మాకు మేము ఇచ్చు కొన్నవారము అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి శ్రీ మేరీ ప్రశాంతి, డి.సి.పి. శ్రీ హర్షవర్ధన్ రాజు గారు, స్పెషల్ బ్రాంచ్ ఏ.డి.సి.పి శ్రీ లక్ష్మీపతిగారు, ఏ.సి.పి.లు శ్రీ కే.వి.వి.యన్.వి. ప్రసాద్‌గారు, శ్రీ రవికాంత్‌గారు, శ్రీ వెంకటేశ్వర రావు గారు, ఏ.ఒ. శ్రీ టి.రంగారావు, సి.పి.ఓ. సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది మరియు పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--x--